క్లుప్తంగా

సకాలంలో పన్నులు చెల్లించాలి



దుకాణదారులకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్

ఆలేరురూరల్ : సకాలంలో పన్ను చెల్లించి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని వ్యాపార సముదాయాల యజమానులకు సోమవారం పన్నుల చెల్లింపుపై అవగాహన కల్పించారు. వృత్తి వ్యాపార లైసెన్సులను పొందాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను బకాయిలు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలన్నారు. పన్నులు చెల్లించని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ శారద, జగన్‌మోహన్ ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం



అడ్డగూడూరు : విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న మండల వైద్యాధికారి భరత్ రాథోడ్

భువనగిరి : పట్టణ శివారులోని ఎస్టీ వసతి గృహంలో సోమవారం ఇన్నర్ వీల్‌క్లబ్, శ్రీ ఆర్కే ఆస్పత్రి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత దంత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు అరుణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ చావా ఆశ్లేష, కోశాధికారి వెంకమ్మ, పాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ జయశ్రీ, సుమిత్ర, సీడబ్ల్యూసీ చైర్మన్ బండారు జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో సోమవారం మండల వైద్యాధికారి భరత్ రాథోడ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజీనా, సూపర్‌వైజర్ సరోనా, మరియా రాణి, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఫౌండేషన్ సేవలు అభినందనీయం



రేకుల షెడ్‌ను ప్రారంభిస్తున్న ఎంఈఓ రఘురాంరెడ్డి

మోటకొండూర్ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చేయుత, కంది శశిధర్‌రెడ్డి ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎంఈఓ రఘురాంరెడ్డి అన్నారు. చేయుత ఫౌండేషన్ సహకారంతో సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్మించిన మధ్యాహ్న భోజనశాల రేకుల షెడ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శశిధర్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ కంది చంద్రకళ వెంకట్ రెడ్డి, కంది అనిల్‌కుమార్‌రెడ్డి, ఏనుగు నాగిరెడ్డి, శ్వేతారెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

తాగు నీటి సమస్య పరిష్కరించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు లందగుట్ట యాదవుల కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ రామలింగంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన ప్రణాళిక లేకపోవడంతోనే పట్టణంలో తాగునీటి సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాలనీవాసులు కడారి పర్వతాలు,కడారి వీరేశం,మోహన్ రెడ్డి,కడారి యాదమ్మ,కడారి విజయ, రూపమ్మ,కడారి లక్ష్మి,కడారి పద్మ, శాంతమ్మ పాల్గొన్నారు.

బోనాల మహోత్సవం



బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల, చౌదర్‌పల్లి గ్రామాల్లో సోమవారం భ్రమరాంభ మల్లిఖార్జున స్వామి వారి పండుగలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బోనాల మహోత్సవం వైభవంగా జరిగింది మహిళలు అధిక సంఖ్యలో బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయం చ స్వామివారికి నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఆ కంపెనీ మాకొద్దు..

- కాటేపల్లిలో పంట పొలాల మధ్యలో టైర్ల రీసైక్లింగ్ కంపెనీ నిర్మాణం
- నీరు, గాలి కలుషితం అవుతాయని రైతుల ఆవేదన
- అనుమతులు రద్దుచేయాలని గ్రామస్తుల వేడుకోలు

మోటకొండూర్: 'టైర్ల రీసైక్లింగ్ కంపెనీ మాకొద్దు.. దాంతో మా ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదముంది' అంటూ మండలంలోని కాటేపల్లి గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పచ్చని పొలాలు మధ్య కంపెనీ ఏర్పాటు చేస్తే నీరు, వాతావరణం కలుషితమవడంతో పాటు దీర్ఘకాల వ్యాధులతో ఆరోగ్య సమస్యలు తలెత్తే పరిస్థితి నెలకొంటుందని పలువురు వాపోతున్నారు. కంపెనీని నిర్మించొద్దని కలెక్టర్, ఎంపీడీఓ, తహసీల్దార్‌తో పాటు ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు ఇచ్చినా.. పరిశ్రమ గేటు వద్ద పలుమార్లు ధర్నాలు చేపట్టిన ఎవరూ పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్తులు వాపోతున్నారు. నిర్మాణంలో ఉన్న ఫ్యాక్టరీ పనులను ఆపాలని కంపెనీ గేటు ఎదుట ధర్నాలు చేపడితే కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరిస్తుండడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

కంపెనీ ఏర్పాటుకు అనుమతులు!

మండలంలోని కాటేపల్లి గ్రామంలో టైర్ల రీసైక్లింగ్ కంపెనీ నిర్మించేందుకు అనుమతులు పొందినట్లు తెలుస్తోంది. టైర్ల రీసైక్లింగ్ ద్వారా నూనె, ఇనుము తీసుకోవడానికి డీటీసీపీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఇరిగేషన్, గ్రామపంచాయతీల వద్ద అనుమతిని పొందినట్లు కంపెనీ యాజమాన్యం తెలుపుతోంది. అయితే టైర్ల రీసైక్లింగ్ కంపెనీ నుంచి అత్యంత ప్రమాదకర వాయువులు విడుదల అవుతాయని కంపెనీని ఇక్కడ నిర్మించొద్దని పలువురు డిమాండ్ చేస్తున్నారు. పాత టైర్లను యంత్రాల్లో 8గంటల పాటు కరిగించగా ఇనుము, నూనె, వ్యర్థాలను తీయడంతో ఘాటైన వాసనలు, పొగతో పాటు సూక్ష్మపరిమాణంలో బూడిద లేచి చుట్టు పక్కల ఉన్న పంట పొలాలు, ఇళ్లపై చేరుతుందని గాలి, నీళ్ల కలుషితం కావడంతో పాటు సల్ఫర్ వాయువులు విడుదలై శ్వాసకోస ఇబ్బందులకు దారితీస్తాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంట పొలాల మధ్యలో చేపడుతున్న నిర్మాణాలను నిలిపివేసి బీడు భూములు, గ్రామాలకు దూరంగా కంపెనీ ఏర్పాటుకు అనుమతిని ఇవ్వాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.



పచ్చని పొలాల మధ్యలో నిర్మిస్తున్న టైర్ల రీసైక్లింగ్ కంపెనీ



కంపెనీ గేటు వద్ద ధర్నా చేస్తున్న గ్రామస్తులు (ఫైల్)

ఎవరూ పట్టించుకోవడం లేదు



కాటేపల్లి గ్రామంలో ఎనిమిది ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. మా భూమి సమీపంలోనే టైర్ల రీసైక్లింగ్ కంపెనీలు పెడుతున్నారు. పంట పొలాలకు సమీపంలో కంపెనీ నిర్మాణానికి అనుమతులు ఇవ్వొద్దని అధికారులను, ప్రజాప్రతినిధులను వేడుకున్న ఎవరూ పట్టించుకోవడం లేదు.

– మంత్రి ఉప్పలయ్య, కాటేపల్లి

అనుమతులు రద్దు చేయాలి



టైర్ల రీసైక్లింగ్ కంపెనీతో భూమి, గాలి, నీరు కలుషితం అవుతాయి. దీంతో మా ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదముంది. తరువాత తరాలను సైతం ప్రభావితం చేసే హానికరమైన వాయువులు వెలువడే అవకాశముంది. టైర్ల కంపెనీ ఏర్పాటు అనుమతులను రద్దు చేయాలని కోరుతున్నాం.

– మంత్రి ప్రభాకర్, కాటేపల్లి

విష వాయువులు వెలువడవు

టైర్ల రీసైక్లింగ్ కంపెనీతో ఎలాంటి నష్టం ఉండదు. పాత టైర్లను యంత్రాలలో 30నిమిషాలు మరిగించి అందులో నుంచి వచ్చే నూనెను, ఇనుమును మాత్రమే తీయడం జరుగుతుంది. దీని ద్వారా ఎలాంటి విష వాయువులు వెలువడవు. పొగ 100 మీటర్ల ఎత్తుగల గొట్టం గుండా గాలిలో కలుస్తుంది. పంటల పొలాలకు, ప్రజలకు ఎలాంటి హాని ఉండదు.

– మహేష్, కంపెనీ యాజమాని

రామన్నపేట అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : రామన్నపేట మండల అభివృద్ధి అధిక ప్రాధాన్యం ఇస్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.మండలకేంద్రంలోని సర్వేనంబర్ 584లో కోర్టు సముదాయముల నిర్మాణం కోసం ప్రతిపాదించిన స్థలాన్ని సోమవారం పలువురు అధికారులు, న్యాయవాదులతో కలిసి పరిశీలించారు. కోర్టు సముదాయం నిర్మాణానికి ఆటంకం కలుగకుండా చదునైన స్థలాన్ని కేటాయించాలన్నారు. అనంతరం సర్వే నంబర్ 704లో క్రీడా మైదానం ఏర్పాటు స్థలాన్ని పరిశీలించారు. ఎన్నికల వరకే రాజకీయాలు పరిమితం కావాలని, అభివృద్ధి విషయంలో పార్టీలకతీతంగా పనిచేయాలన్నారు. రామన్నపేట అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు అధిక నిధులు కేటాయిస్తానన్నారు. ఆయనవెంట ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ సి. లాల్‌బహదూర్, మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఏ మజీద్, వివిధపార్టీల నాయకులు మేక అశోక్ రెడ్డి, గంగుల వెంకటరాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్, ఎండీ రెహాన్, ఎండీ అక్రం, వనం చంద్రశేఖర్, జెల్లెల పెంటయ్య, ఊట్కూరి నర్సింహ, గుత్తా నర్సింహారెడ్డి, ఎండీ జమీరొద్దిన్, జెల్ల వెంకటేశం, గాదె శోభారాణి, ఎండీ నాజర్, గురుకు శివ తదితరులు ఉన్నారు.



కోర్టు ఏర్పాటు ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

టాలెంట్ టెస్టులతో శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవచ్చు

- డీఈఓ సత్యనారాయణ

భువనగిరి : సైన్స్ టాలెంట్ టెస్టులతో విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవచ్చని డీఈఓ సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్స్ సైన్స్ టీచర్స్ జిల్లా ఫోరం ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కోరారు. అనంతరం రాష్ట్ర టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైన శివ, తేజిత్‌రెడ్డి, అంజన్‌కుమార్‌లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు బుస్సా రమేష్, రాష్ట్ర ప్రధాన రాజశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అండాలు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డీఈఓ సత్యనారాయణ

విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

భువనగిరి : విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని కోరుతూ డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మైలారం సత్తయ్య ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వినాయక చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ లక్ష్మీనరసింహారెడ్డి, అధ్యాపక జ్వాల సంపాదకుడు శ్రీనివాస్‌చారి, జిల్లా కమిటీ సభ్యుడు వెంకట్‌రెడ్డి, జంగారెడ్డి, మండల శాఖ చైర్మన్ జనార్దన్, రవి, శివలింగం పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

పట్టణంలోని డీటీఎఫ్ కార్యాలయంలో మండల శాఖ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జనార్దన్, ప్రధాన కార్యదర్శులుగా శశికాంత్, ఉపేంద్రదేవిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, నాగేందర్, వి జయ, మురళీ, ఆంజనేయులు, నరేందర్‌రెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి, జయరావు, వెంకన్న ,అనిత పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న డీటీఎఫ్ నాయకులు

ఆలయ అభివృద్ధికి విరాళం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు గ్రామంలోని బంగారు మైసమ్మ దేవాలయ పునర్నిర్మాణానికి డీసీసీ ఉపాధ్యక్షుడు, పిలాయిపల్లి గ్రామానికి చెందిన కళ్లెం రాఘవరెడ్డి రూ.20వేల విరాళాన్ని సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కాసుల అంజయ్య, నాయకులు దాసరి నర్సింహ, వెంకటేశ్, కిషన్, జెల్ల వెంకటేశం, దానయ్య, బి. లచ్చయ్య, ఎల్లయ్య, యాదయ్య, బాలయ్య, బలరాం పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన కనుకుంట్ల సునీత భర్త నర్సిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. చిట్యాల మండలం వెలిమినేడు ఉన్నత పాఠశాలకు చెందిన 2002–03 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వవిద్యార్థులు సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ. 85వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మంకాల జ్యోతి, ఎ.భరత్‌కుమార్, నాతి నరేష్, రాధ, మమత, అర్రూరి నాగమణి, హైమావతి పాల్గొన్నారు. మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన చిప్పలపల్లి రామక్క ఇటీవల మృతి చెందింది. ఆదిజాంభవ మహాసేనవారు ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి సోమవారం రూ.12వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో యాదగిరి, సుదర్శన్, రవిందర్, మల్లేష, విష్ణు, పరశురాములు, శివ, ప్రతాప్, రామచంద్రం, కృష్ణ, రాములు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మునీరాబాద్ గ్రామానికి పొండాల శ్రీలత భర్త ప్రవీణ్‌గౌడ్ ఇటీవల మృతి చెందాడు. జలాల్‌పూర్ జెడ్పీ హై స్కూల్ 2006–07 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం శ్రీలతను పరామర్శించి రూ.81,500 ఆర్థికసాయం అందజేశారు.

రాజాపేట : అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన పేయింటర్ నీల సిద్దిరాజును సోమవారం పేయింటర్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించారు. అసోసియేషన్ తరపున రూ. 9వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు చంద్రశేఖర్, భాను, శేఖర్, వీరేషం, బాలస్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జనంపల్లి గురుకులం సందర్శన



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న జడ్జి మాధవీలత

రామన్నపేట : మండలంలోని జనంపల్లి బాలికల గురుకుల పాఠశాలను సోమవారం రామన్నపేట సబ్‌కోర్టు జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాధవిలత సందర్శించారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచనలు చేశారు. ఆమె వెంట లీగల్ సర్వీస్ యూనిట్ ప్యానెల్ లాయర్ మామిడి వెంకట్‌రెడ్డి ఉన్నారు.

ఆర్టీసీ బస్సు సర్వీస్ ప్రారంభం



పెద్దరావులపల్లికి వచ్చిన ఆర్టీసీ బస్సు వద్ద హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

భూదాన్‌పోచంపల్లి : ఉప్పల్ ఎక్స్ రోడ్డు నుంచి బీబీనగర్, భట్టుగూడెం మీదుగా మండలంలోని పెద్దరావులపల్లి గ్రామానికి నూతనం ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సర్వీస్ సోమవారం ప్రారంభమైంది. గ్రామానికి బస్సు రావడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిలుక బుచ్చయ్య, ఏనుగు సంజీవరెడ్డి, జడల రాజయ్య, గుర్రాల శ్రీనాథ్, చొక్కారెడ్డి, గుర్రాల శ్రావన్, మట్ట శంకర్, గుర్రాల శ్రీకాంత్, జడల యాదయ్య, సంగెం కిష్టయ్య, మల్లయ్య, పర్వతం అశోక్, మెరుగు అంజయ్య, ఒంటెద్దు లక్ష్మయ్య, ఏనుగు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఆలయాల్లో కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు

రామన్నపేట : మండలంలోని సిరిపురం శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి ఆలయ వార్షికోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం చండీహోమం నిర్వహించి పూర్ణాహుతి చేశారు. గణపతి, నవగ్రహపూజల అనంతరం స్వామివారికి రుద్రాభిషేక పూజలు నిర్వహించారు. దేవతామూర్తులను పట్టువస్త్రాలతో అలంకరించి త్రిశూలస్నాన పూజలు నిర్వహించారు. కల్యాణమూర్తులను పల్లకిలో ఊరేగించి పవళింపు సేవ చేశారు. వేడుకల్లో ఆలయచైర్మెన్ ఏళ్ల నాగమణిబుచ్చిరెడ్డి, ధర్మకర్త ఏళ్ల రాజశేఖర్‌రెడ్డి, మండల విద్యాధికారి గవ్వా జ్యోతీ, ఏళ్ల సంజీవరెడ్డి, రాపోలు రమేష్, సూదిని చంద్రారెడ్డి, అప్పం రాములు, పెంటయ్య, అంజయ్య పాల్గొన్నారు.

వైభవంగా లక్ష బిల్వార్చన

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం మాజీ కౌన్సిలర్ భోగ భానుమతి విష్ణు దంపతుల ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన పూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్‌రెడ్డి, గుండు శ్రీరాములు, దేవాలయ కమిటీ అధ్యక్షుడు కుడికాల భిక్షపతి, ఉపాధ్యక్షులు చిక్క అశోక్, భావనారుషి, ప్రధానకార్యదర్శి పొట్టబత్తిని ధనుంజయ్య, సహాయకార్యదర్శి భోగ అయ్యన్న, కార్యదర్శి తంతరపల్లి యాదగిరి, కోశాధికారి శ్రీరాములు, ధర్మకర్తలు గిరి, మల్లేశ్ పాల్గొన్నారు.

కనుకదుర్గ ఆలయంలో చండీ హోమం

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని శ్రీకనకదుర్గ దేవాలయ ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మ కర్తలు ఏనుగు సురేందర్ రెడ్డి–సుగంధిని పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రథోత్సవం

బొమ్మలరామారం : మండలంలోని నాగినేనిపల్లిలో గల శ్రీ ఉమామహేశ్వర స్వామి వార్షిక బ్రహోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నేరళ్లపల్లి లక్ష్మయ్య శర్మ, హరిబాబు శర్మ, దేవస్థాన కమిటీ చైర్మన్ సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, కొండోజు ఆంజనేయులు, జంగారెడ్డి, కృష్ణ, మల్లారెడ్డి, కల్వన వెంకటేష్, బీరప్ప, భూపాల్, రామిడి శ్రావణ్ ప్రసాద్ రెడ్డి, నర్సింహారెడ్డి, పాష, నర్సింహ, చిక్క రమేష్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని గొల్లగూడెం గ్రామంలోని శ్రీలక్ష్మీనరసింహా స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, బొక్క జైపాల్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి, రమేష్, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : పూర్ణాహుతి చేస్తున్న భక్తులు



ఆత్మకూరు(ఎం) : హోమం నిర్వహిస్తున్న భక్తులు



భూదాన్‌పోచంపల్లి : లక్ష బిల్వార్చన పూజలో పాల్గొన్న భక్తులు



బొమ్మలరామారం : స్వామివారి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఓటరు, పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా విడుదల

ఆత్మకూరు(ఎం): మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఓటరు ముసాయిదా జాబితా ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రాములు నాయక్ మాట్లాడుతూ మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు 49 పోలింగ్ కేంద్రాలను గుర్తించామని తె లిపారు. మండలంలో మొత్తం ఓటర్లు 24,970 ఉన్నారని తెలిపారు. ఆత్మకూరు(ఎం), కప్రాయపల్లి, పల్లెర్ల ఎంపీటీసీ కేంద్రాలను నామినేషన్ కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆత్మకూరు(ఎం) నామినేషన్ కేంద్రంలో ఆత్మకూరు(ఎం), కొరటికల్, సింగారం ఎంపీటీసీ స్థానాల వారు. కప్రాయపల్లి నామినేషన్ కేంద్రంలో కప్రాయపల్లి, పారుపల్లి ఎంపీటీసీ స్థానాల వారు. పల్లెర్ల నామినేషన్ కేంద్రంలో పల్లెర్ల, కూరెల్ల, రహీంఖాన్‌పేట ఎంపీటీసీ స్థానాల వారు నామినేషన్లు దాఖలు చేయాలని తెలిపారు. జెడ్పీటీసీకి మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ కేంద్రం కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి పాల్గొన్నారు.

నేడు భూదాన్‌పోచంపల్లిలో..

భూదాన్‌పోచంపల్లి : ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి మండలంలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ స్టేషన్లపై మంగళవారం ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను విడుదల చేయనున్నట్లు ఎంపీడీఓ భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల్లో ఏమైనా అభ్యంతరాలుంటే ఈ నెల 13లోపు అభ్యంతరాలు, సూచనలను స్వీకరిస్తామని తెలిపారు. 13న అన్ని రాజకీయపక్షాలతో సమావేశం నిర్వహిస్తామని, 14న ముసాయిదా పోలింగ్ స్టేషన్లపై వచ్చిన అభ్యంతరాలు, సూచనలను పరిగణలోకి తీసుకొని పరిష్కరించి తుది జాబితాను తయారు చేసి కలెక్టర్ ఆమోదం కోసం పంపిస్తామని తెలిపారు. 15న కలెక్టర్ ఆమోదంతో ఖరారు చేయబడిన పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ఎంపీడీఓ కార్యాలయంలో ప్రదర్శిస్తామని తెలిపారు.



ఆత్మకూరు(ఎం) : ఓటరు ముసాయిదా జాబితా విడుదల చేస్తున్న అధికారులు

బీఫాంలు ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ

– డీసీసీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి


మోత్కూరు : పార్టీ గుర్తుపై జరిగే ఎన్నికల్లో అభ్యర్థులకు బీఫాంలు ఇచ్చేది ఎమ్మెల్యే కాదని, కాంగ్రెస్ పార్టీ అని డీసీసీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వల్లంభట్ల పూర్ణచందర్‌రావు, మోత్కూరు మండల పార్టీ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ అన్నారు. సోమవారం మోత్కూరులో వారు విలేకరులతో మాట్లాడుతూ తుంగతుర్తికి నేనే ఎమ్మెల్యే, నేనే బాస్ అని చెప్పుకుంటున్నారని, ఆయన కేవలం ప్రజాప్రతినిధి మాత్రమేనని, పార్టీ అధినేత కాదని ఎద్దేవా చేశారు. నిన్ను గెలిపించిన నిఖార్సయిన కాంగ్రెస్ కార్యకర్తలం తామేనన్నారు. కాంగ్రెస్ పార్టీ బీఫాంపై ఎమ్మెల్యే సంతకం చేస్తే అది చెల్లదన్న విషయాన్ని గ్రహించాలన్నారు. మిమ్మల్ని గెలిపించిన కార్యకర్తలనే ఖబర్దార్ అని అంటున్నారు.. జాగ్రత్త అని హెచ్చరించారు. పథకాల విషయాన్ని అధికారులు చూసుకుంటారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఏకపక్ష నిర్ణయాలతో పార్టీ రెండు గ్రూపులుగా ఏర్పడిందని, నియోజకవర్గ అభివృద్ధి కోసం మంచి మార్గాన్ని ఎంచుకో వాలని హితవు పలికారు. నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలో కోఆర్డినేషన్ కమిటీలు వేయాలని డిమాండ్ చేశారు.

కమ్మేసిన పొగమంచు

చౌటుప్పల్ /భూదాన్‌పోచంపల్లి/ మోత్కూరు : జిల్లాలోని పలు ప్రాంతాలను సోమవారం పొగమంచు కమ్మేసింది. ఉదయం 9గంటల వరకు సూర్యోదయం కనిపించలేదు. దట్టమైన పొగమంచు కారణంగా ప్రజలు దైనందిన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇబ్బందులు పడ్డారు. వాహనదారులు లైట్లు వేసుకుని రాకపోకలు సాగించారు.



చౌటుప్పల్‌లో హైవేపై లైట్లు వేసుకుని వెళ్తున్న వాహనాలు



పోచంపల్లి పట్టణాన్ని కమ్మేసిన పొగమంచు



మోత్కూరులో..

సంక్షిప్త సమాచారం

బెల్టు దుకాణాలపై పోలీసుల దాడులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద గల బెల్టు దుకాణాలపై సోమవారం పోలీసులు దాడులు చేశారు. ఓ బెల్టు దుకాణంలో 4.2 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకుని బెల్ట్ దుకాణం నిర్వహిస్తున్న నవీన్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామ శివారులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వల్లందాసు స్వామికి చెందిన దుకాణంపై సోమవారం పోలీసులు దాడి చేశారు. 6లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు.

హామీల అమలులో విఫలం

ఆలేరురూరల్ : ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్పా ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల పైలట్ ప్రాజెక్టులో అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందన్నారు. రీసర్వే చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చొడబోయిన కనకయ్య, రవి,ప్రవీణ్, పరుశరాములు, తెడ్డు ఆంజనేయులు, ఓదయ్య, పార్వతి, సరిత పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

వలిగొండ : ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టీయూజేఏసీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన వారి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 14నెలలు గడిస్తున్న ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు.

శత జయంతి ఉత్సవాలు

భువనగిరి : పట్టణంలోని ఓంకార్ ఆశ్రమ వ్యవస్థాపకుడు పరమసంత్ సద్గురు శరన్‌దాస్ జీ శత జయంతి ఉత్సవాలను సోమవారం ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో హోమాలు, యజ్ఞనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వయోగి, మాతాజీ శివానంద సరస్వతి, రామకృష్ణనందగిరి, శంకరానందగిరి, సత్యానందగిరి పాల్గొన్నారు.

13న మెగా జాబ్ మేళా

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ప్రతిభ ఒకేషనల్ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 13న మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి తెలిపారు. సోమవారం కళాశాలలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు.పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, ఐటీఐ విద్యార్హతలు కలిగిన యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో ప్రి న్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, అధ్యాపకులు పూ జ, పూజ, సంధ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.